RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి134 పేజీలు 04 మంగళవారం28అక్టోబర్2025



## తుఫాన్ ఎదుర్కొనేందుకు యంత్రాంగం రెడీ

మన సాక్షి గొంతుక డెస్క్ బంగాళాఖాతంలో ఏర్పడిన సైక్లోన్ మొంథా ప్రభావాన్ని వీలైనంత తక్కువ చేసి.. ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా ఉండేందుకు సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు.తీర, లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను రిలీఫ్ క్యాంపులకు మార్చారు. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, అవసరాలు పంపిణీ చేయాలని ఆదేశించారు. మొత్తం 2,707 తుపాను ప్రభావిత గ్రామాలను గుర్తించారు. 3,211 జెనరేటర్లను ఆయా ప్రాంతాలకు పంపించారు. మండల్ స్థాయి స్టాక్ పాయింట్లలో బియ్యం, నిత్యావసరాలను రెడీగా ఉంచారు

## దూసుకొస్తున్న మొంథాతుఫాను

మన సాక్షి గొంతుక డెస్క్ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తుఫాను ప్రభావం ప్రారంభమైంది. మంగళవారం రాత్రికి తుఫాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఇప్పటి కే పలు ప్రాంతాల్లో వర్షాలు మొదలయ్యాయి. మొంథా తుఫాను తీవ్ర రూపం దాల్చుతోంది. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా గంటకు 16 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్నది. కాకినాడకు ఆగ్నేయంగా 680 కిలోమీటర్లు, విశాఖకు ఆగ్నేయంగా 710 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైం ఉంది. మంగళవారం తీవ్ర తుఫానుగా మారి సాయంత్రం కాకినాడ దగ్గర తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.



## వీధి కుక్కలతో దేశం పరువు పోతోంది

మన సాక్షి గొంతుక డెస్క్ వీధికుక్కల కారణం భారత ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతింటోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వీధి కుక్కల క్రూరత్వం, దాడులు పెరగడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వీధి కుక్కల దాడి ఘటనలు నిరంతరం జరుగుతున్నాయని, మన దేశాన్ని విదేశీయులు కించపరిచేలా మాట్లాడటానికి ఇవి ఆస్కారం కలిగిస్తున్నాయని వ్యాఖ్యానించింది.అంతేకాదు.. గత ఆగస్టులో కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారా? లేదా? అని రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించింది.



## ఓట్ల కోసమే బీఆర్ఎస్ డ్రామాలు



మన సాక్షి గొంతుక డెస్క్ హరీష్ రావు విమర్శలకు తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జూబ్లీ ఉపఎన్నిక కోసం బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతోందన్నారు. ఇన్నాళ్లూ వాళ్లకి ఆటో కార్మికులు గుర్తుకు రాలేదా? అని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏ ఒక్కరినీ మోసం చేయలేదని, బీఆర్ఎస్ చేసిన పాపాలే ఇప్పటి ప్రభుత్వాన్ని వెంటాడుతూ ఏ పని చేయకుండా అడ్డుపడుతున్నాయని ఘాటు వ్యాక్యలు చేశారు.

## అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలే

మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ సంక్షేమ పథకాల గురించి ప్రజలను మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావుఅడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ స్కీములతో ప్రజలు హ్యాపీగా ఉన్నారు.. గుడికి వెళ్లాలన్నా, బడికి వెళ్లాలన్నా, బంధువుల ఇంటికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సుల్లో సంతోషంగా వెళ్తున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని ప్రజలు చెబుతున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు రూ.6 వేల కోట్లు ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు.పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలేదు కానీ.. ఇప్పుడు ఆటో కార్మికుల గురించి హరీష్ రావు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆటో కార్మికులను రెచ్చకొడుతూ అడ్డదిడ్డంగా మాట్లాడితే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.



మన సాక్షి
గొంతుక
మంగళవారం28అక్టోబర్2025



విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో

# కూడిన జూనియర్ కళాశాల నిర్మాణం

మన సాక్షి గొంతుక గోదావరిఖనిరామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో కూడిన జూనియర్ కళాశాల నిర్మాణం చేపడతామని రామగుండం ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం గోదావరిఖనిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, స్థానిక విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో కూడిన ప్రభుత్వ జూనియర్ కళాశాల త్వరితగతిన నిర్మాణం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిసిఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 27, (మనసాక్షి గొంతుక):రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో సిరి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. పత్తి కొనుగోలులో రైతులకు అనుకూలంగా ఉండే పద్ధతులనే పాటించాలని సిసిఐ అధికారులకు సూచించారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండాలని తెలిపారు. రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని అన్నారు. 8శాతం తేమ ఉండే విధంగా పత్తిని అరబెట్టుకొని తీసుకురావాలని అప్పుడే కనీస మద్దతు ధర రూ 8,110 లభిస్తుందని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యం, మక్కలు పత్తి పంటలను స్వయంగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధర అందిస్తుందని అన్నారు. రైతులకు అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డివో డిఎస్ వెంకన్న, సిసిఐ అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతికి నిత్యం కృషి



చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కళ్యాణ్ నగర్ నుండి ఉల్లిగడ్డల బజార్ వరకు ఆధునిక స్ట్రీట్ లైటింగ్ ప్రాజెక్ట్‌ను ఈరోజు ప్రారంభించారు.ఈ ప్రాజెక్ట్ ?22 లక్షల టి.యు.ఎఫ్.ఐ.డి (టి యు ఎఫ్ ఐ డి సి) నిధులతో అమలు చేయబడుతోంది. ఈ లైటింగ్ సౌకర్యం ఏర్పాటు కావడం ద్వారా ప్రజలకు రాత్రి వేళల్లో సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు అనుకూల వాతావరణం కలుగుతుంది. అలాగే, ఈ ప్రాంతం అందంగా మెరుస్తూ, పట్టణ అభివృద్ధికి కొత్త దిశగా తెరుస్తుంది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం, ప్రాంతీయ అభివృద్ధి మా ప్రాధాన్యత. ప్రతి వాడ, ప్రతి వీధి వెలుగులతో నిండిపోవాలి. రామగుండం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది,అన్నారు.రామగుండం పట్టణం నూతన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతులమీదుగా

# ఫంక్షన్ హాల్‌కు ప్రారంభం.

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూరు రెవెన్యూ పరిధిలో కొత్తగా నిర్మించిన కాకి కుమార్ ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కాకి కుమార్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు శాలువా కప్పి,జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ ఇవ్వకుంటే యుద్ధానికి అయినా సిద్ధం

బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 27 హైదరాబాద్ స్థానిక సంస్థల్లోనూ మరియు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుకుంటే యుద్ధానికైనా సిద్ధమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రకటించారుసోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బిసి హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస గౌడ్ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్లు అమలు కావాలంటే షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాల్సిందేనని విద్యా ఉద్యోగాల్లో బీసీలకు న్యాయం జరగాలంటే కచ్చితంగా రిజర్వేషన్ అమలు జరగాలని స్వాతంత్రం వచ్చిన ఈ 78 సంవత్సరాల కాలంలో బీసీలు అన్ని రంగాల్లోనూ వెనుకబాటు తనానికి గురవుతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందడంలో కూడా బీసీలపై పాలకులకు ఎందుకింత వివక్షత అని ఆయన ప్రశ్నించారు. బీసీల ఆగర్భ శత్రువు అయిన బిజెపిని కాలగర్భంలో కలిపివేయటం పెద్ద లెక్క లోనిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

# మరకత శివాలయంలో సినీ నటి స్వాతిప్రియ ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో టాలీవుడ్ నటి, మోడల్ స్వాతిప్రియ (మాస్ చిత్రం) స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. కార్తీకమాసం మొదటి సోమవారం శివలింగానికి పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నారని స్వాతిప్రియ అన్నారు. అనంతరం ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఆమెను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ జనరల్ సెక్రెటరీ జనార్ధన్, సభ్యుడు హనుమంతు, అర్చకుడు ప్రమోద్ ఉన్నారు.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్లగొండ జిల్లా 108 అత్యవసర సేవల కార్యనిర్వాహక అధికారి మధు సోమవారం గుర్రంపోడ్ 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసి అంబులెన్స్ లో వున్న అత్యాధునిక పరికరాల ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అత్యవసర బాధితుల పట్ల సిబ్బంది చేస్తున్న పనితీరును ప్రశంసించారు . ఉమ్మడి నల్లగొండ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ సలీమ్ అంబులన్స్ లో అత్యవసర పరికరాలు అయిన ఆటోమెటెడ్ ఎక్సటర్నల్ దీ ఫిబ్రీలేటర్, మల్టీ పర పేషెంట్ మానిటర్,పోర్టబుల్ ఆక్సిజన్,మొదలగు అత్యాధునిక పరికరాలు గుర్రంపోడ్ అంబులెన్సు లో అందుబాటులో ఉన్నాయని ప్రజలందరు 108 అంబులెన్సు సర్వీస్ ను ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఏం టి గిరి, శివాజీ లు పాలొన్నారు.

ఏబీవీపీ మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షునిగా పెంట

# మహేందర్ నియామకం



మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షులుగా పెంట మహేందర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఏబీవీపీ కరీంనగర్ జోనల్ మీటింగ్స్ ఈనెల 25 26 తేదీలలో కరీంనగర్లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశాల్లో నూతన అధ్యక్షునిగా పెంట మహేందర్ ను నియమించడం జరిగింది. గతంలో పెంట మహేందర్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఏబీవీపీ కార్యదర్శిగా పనిచేయడం జరిగింది ఏబీవీపీ నగర అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు పెంట మహేందర్ విద్యార్థి పరిషత్తు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# రావిరాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ టెంపుల్ నూతన పాలకవర్గం

**ఆలయ కమిటీలోనూ అన్ని వర్గాలకు అవకాశం: కెఎల్ఆర్**

**కొలువుదీరిన రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ గుడి పాలక వర్గం**

**ఆలయ విశిష్టత, అభివృద్ధి పెరిగేలా చూడాలి: కిచ్చెన్న**



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల ఎల్లమ్మ తల్లి ఆలయంలో కెఎల్ఆర్ మాట్లాడుతూ...సామాజిక ధృక్పథంతో అన్ని వర్గాల వారికి ఆలయ కమిటీలో ప్రాధాన్యత కల్పించామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయ కమిటీ పాలకవర్గం ఇవాళ కొలువుదీరింది. గుడి శాశ్వత ఛైర్మన్ రెడ్డిగళ్ల రత్నం సహా ఆరుగురు కమిటి సభ్యులు గొనేమోని బాలరాజ్, తొండేటి గోవర్ధన్ రెడ్డి, పటోళ్ల అర్జున్, ఎరుకల శ్రీలత, మద్దుల చంద్రశేఖర్ రెడ్డి, కొటగళ్ల పల్లవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేఎల్ఆర్... పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయానికి మంచి పేరు, అభివృద్ధి, ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిజాయితీ, దైవభక్తితో పని చేసి ప్రతీ భక్తుడికి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనభాగ్యం కలిగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ రావు, దేవాదాయశాఖ అధికారి ప్రణీత్ సహా డైరెక్టర్ల కుటుంబసభ్యులు, కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు.



## గోదావరి నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు, జెసిబి పట్టివేత

వెంకటాపురం అక్టోబర్ (27 ) మన సాక్షి గొంతుక ప్రతినిధి : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం చొక్కాల గోదావరి పాయ వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే రెవెన్యూ అధికారులు సోమవారం దాడులు నిర్వహిం చారు. 6 ట్రాక్టర్లు, ఇసుకను లోడ్ చేస్తున్న ఒక జెసిబిని స్వాధీనం చేసుకు వాటిని మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలిం చారు. ఈ సంఘటనపై సంబంధిత వాహన యజమానులపై కేసులు నమోదు చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

# లక్షలాది మందితో. దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తాం




( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:)సిజే పై దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని కోరుతూ చేపట్టే ఈఆత్మగౌరవ ర్యాలీకి దళితులతో పాటుగా న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా పెద్ద ఎత్తున తరలి రండి.– ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు ? ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా..? అనేక విషయాల మీద స్పందించే మానవ హక్కుల కమిషన్ కు మౌనం ఎందుకు..? కోర్టులో దాడి జరిగినా కంటెంట్ ఆఫ్ కోర్టు, కోర్టు ధిక్కరణ కింద శిక్షలు ఎందుకు పడవని అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.శంషాబాద్ నందు గల టౌన్ స్పేర్స్ స్టే హోటల్ నందు మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ " సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నేటికి 20 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ గారి స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? తను దళితుడు కాబట్టే స్పందించాల్సిన రాజ్యాంగ వ్యవస్థలు కూడా మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు.నవంబర్ 1న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి సెక్రటేరియట్ పక్కకు ఉన్న గల పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన మహా ర్యాలీ జరుగుతుందని, ఈ ర్యాలీకి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలిరావాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళఎమ్మెస్ పి నరసింహ మాదిగ, ఎమ్మెస్ పి శంషాబాద్ ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకరరావు మాదిగ,రత్నం మాదిగ, బక్కని రవి మాదిగ, ఎర్ర కృష్ణమాదిగ, రాంచందర్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ,గణేష్ మాదిగ, శంషాబాద్ అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ మాదిగ, ఆనంద్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, సురేష్ మాదిగ,ప్రవీణ్ మాదిగ, రాజు మాదిగ,నిఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## లిటేబుల్ టెన్నిస్ రాష్ట స్థాయి టోర్నమెట్లలో జానకీపురం విద్యార్థిని గద్దల సిరి కి గోల్డ్ మెడల్లి







లిమన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్లిమేడ్చల్ డి.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఈ నెల 24,25 తేదీలలో జరిగిన టేబుల్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం సాహితీ జూనియర్ కాలేజీ లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుచున్న విద్యార్థిని గద్దల సిరి అండర్–17 బాలికల విభాగం నందు డబుల్స్ లో గోల్డ్ మెడల్,సింగిల్స్ లో రజిత పథకాలు సాధించింది.కోచ్ సాంబమూర్తి తన శిక్షణలో సిరి మెడల్స్ సాధించడం పట్ల తన సంతోషాన్ని వ్యక్త పరిచారు.గోల్డ్ మెడల్ సాధించిన సిరిని ఖమ్మం జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ సిరి ని అభినందించారు.తమ కూతురుకి శిక్షణ ఇచ్చి గోల్డ్ మెడల్ సాధనకు కృషి చేసిన కోచ్ సాంబమూర్తికి సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# లిలాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారులి




మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీలకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75,అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.లక్కీ డ్రాలో అదృష్టం వరించి,మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు,వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు,పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు.మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి,జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.నాగేంద్ర రెడ్డి,సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి,తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ,ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమానికి హాజరుకాండి

## – సందేహాలు నివృత్తి చేసుకోండి



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ప్రతి మంగళవారం రైతు వేదికలలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మరియు అధికారులచే రైతులకు సలహాలు సూచనలు ఇవ్వటానికి రైతు నేస్తం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు మరియు అధికారులు అప్పటికప్పుడే సందేహ నివృత్తి చేయడం జరుగుతుంది.28వ తారీఖున జరగబోయే రైతు నేస్తం కార్యక్రమంలో ప్రతి కొనుగోలు కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కాపాస్ కిసాన్ యాప్ గురించి మరియు మొక్కజొన్న కొనుగోళ్ల గురించి రైతులకు వివరించడం జరుగుతుంది.అలాగే ఇప్పుడు ఉన్న పంటల స్థితిగతులు మరియు పురుగులు తెగుళ్ల నివారణ చర్యలు రైతులకు వివరించడం జరుగుతుంది.కాబట్టి రైతు సోదరులందరూ కూడా ఎక్కువ సంఖ్యలో వీడియో కాన్ఫరెన్స్ ఉన్న మీ రైతు వేదికలలో హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేయడం జరుగుతుందని మధిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర తెలిపారు.

మన సాక్షి
గొంతుక
మంగళవారం28అక్టోబర్2025

# లినరసింహకుంట అలుగు ఎత్తు తగ్గించాలి మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్లి,

## లిహైడ్రా కమిషనర్ రంగనాథ్ గ్రామస్తుల విజ్ఞప్తి చేసిన మహేశ్వరం నియోజకవర్గం నాయకులులి



లి(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:)లి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ అధ్యక్షులు యదీష్ మాట్లాడుతూ…శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామ పరిధిలో గల నరసింహకుంట (ఐడి నెంబర్. 2385) వద్ద కొందరు వ్యక్తులు అలుగు ఎత్తు పెంచడంతో, వర్షాకాలంలో ఎఫ్ టి ఎల్ స్థాయిని మించి నీరు నిల్వ అవుతూ, ఔటర్ రింగ్ రోడ్ ( ఔటర్ రింగ్ రోడ్) ఎగ్జిట్ నెంబర్.15 వద్ద నీటి మునక సమస్య ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.సాధారణ వర్షాలకు కూడా కుంట నిండిపోవడంతో,వరదనీరు రహదారిపై నిలిచి పాదచారులు,వాహనదారులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇది ప్రజల భద్రతకు ముప్పుగా మారిందని పేర్కొన్నారు.నరసింహకుంట అలుగు ఎత్తును పూర్వస్థితికి తగ్గించి,నీరు సాఫీగా బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ఎండిఏ కమిషనర్ ని గ్రామస్థులు సవినయంగా కోరారు.ఈ విజ్ఞప్తిని మాజీ సర్పంచులు మరియుగోల్కొండ దగ్గరలోని ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 15 వద్ద వర్షాల వల్ల గత కొన్ని నెలలుగా నీరు నిలువ ఉండడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారిందనీ….. రాకపోకలకు అంతరాయం కలుగుతుందనీ….. వర్షం నీరు నిలవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అని….తక్షణమే చర్య తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని మహేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు టి. యాదేశ్ మరియు రాష్ట్ర యువమోర్చా నాయకులు కుండే వెంకటేష్ కలిసి సమస్య వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి బొమ్మ దేవేందర్, మహేందర్ బాబు…. చిన్న గోల్కొండ అనంత, వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రవి,పెద్దగోల్కొండ గ్రామ ప్రజలు సంయుక్తంగా సమర్పించారు.

# ఆలయాలకు కార్తీకసోమవారం శోభ



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:కార్తీక మాసం ప్రారంభమైన నేపథ్యంలో గుర్రంపోడు మండల శ్రీ ఉమామహేశ్వర, బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయలలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ముఖ్యంగా ఈ రోజు కార్తీక మాసంలో వచ్చిన మొదటి సోమవారం కావడంతో తెల్లవారుజామున నుంచే ఆలయాల వద్ద భక్తుల సందడి కనిపించింది. కార్తీక సోమవారం పవిత్ర దినం గా భావించిన భక్తులు గంగా స్నానం చేసి, భక్తి భావంతో శివాలయాలు, విష్ణుమందిరాలను దర్శించుకున్నారు. అలాగే మండలములో అన్ని దేవాలయాలు ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడుతున్నాయి.కుటుంబ సమేతంగా ఆలయాలకు వచ్చిన భక్తులు పరమేశ్వరునికి పాలు, తేనె, బెల్లం, నీరు, బిల్వదళాలతో అభిషేకాలు నిర్వహించారు. అనేక ఆలయాలలో దేవాలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్‌లు, తాగునీటి సదుపాయాలు, భోజన ప్రసాదం వంటివి అందుబాటులో ఉంచారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని కార్తీక దీపాలు వెలిగించారు. భక్తి, ఆరాధన, ఆధ్యాత్మికతతో నిండిన కార్తీక సోమవారం రాష్ట్రమంతా ఉత్సాహంగా కొనసాగుతోంది.

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అరెస్ట్ ను ఖండించిన గొల్లపెల్లి బీ.ఆర్.ఎస్ మండల నాయకులు




జగిత్యాల జిల్లా అక్టోబర్ 27 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాలును స్వీకరించి హైదరాబాద్లోని 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసినందుకు గొల్లపెల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా కండించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు.అభివృద్ధి పై చర్చకు రమ్మని రాకుండా తప్పించుకుండే కాకుండా పోలీసులతో నిర్భందించడం ఎంత వరకు సమాజసమో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము.బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో చేసిన అభివృద్ధి పై ఏమి మాట్లాడాలో ఎలా మాట్లాడాలో కూడా తెలియక చర్చకు రాలేదు అనే విషయం తెలంగాణ ప్రజలకు మరియు ముఖ్యంగా ధర్మపురి ప్రజలకు కూడా అర్థమవుతుంది.అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ చేయడం కాదు చేసిన సవాల్ ను నిలబట్టుకోనే దైర్యం ఉండాలని తెలిపారు.మాజీ ఎంపీపీ నక్క శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సర్కారు కాకుండా సర్కాసు నడిచేలా ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు.ప్రభుత్వం పనులు చేయాల్సింది పోయి కమిషన్ ల కోసం మంత్రులు కొట్టుకునే స్థాయికి వచ్చిందన్నారు.సంక్షేమ శాఖ మంత్రి సవాల్ విసిరి స్వీకరించి వచ్చిన తరువాత తోక ముడిచారు అన్నారు.జూబ్లీ హిల్స్లో మీకు తగిన గుణపాఠం చెబుతారు అన్నారు.నల్ల శ్యామ్ మాట్లాడుతూ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వం యొక్క అభివృద్ధి మీద చర్చకి సిద్ధమా అని సవాల్ విసిరి,సవాల్ స్వీకరించిన తరువాత వచ్చిన మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ని అరెస్ట్ చెపించడం అప్రజాస్వామికం అన్నారు.మీ ప్రభుత్వం లో ఎం జరిగిందో చర్చ కి రాకుండా అరెస్టు చేయడం మీ యొక్క అసమర్ధ పాలన కి అద్దం పడుతుంది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుగుతున్న పరిణామాలు అన్ని గమనిస్తున్నారు అన్నారు.గోస్కుల జలంధర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి తట్టుకోలేక అధికారంలోకి వచ్చిన తరువాత కూడా పాలన చేయకుండా ప్రతిపక్షం మీద నెపలు వేస్తూ కాలం వెల్లదిస్తున్నారు అన్నారు.ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు కావస్తున్న తట్టెడు మట్టి కూడా పోయని అసమర్థ ప్రభుత్వం అని అన్నారు.సవాల్ వేసే ముందు ఆలోచించుకొని వేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య,బి.ఆర్.ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్,బి.ఆర్.ఎస్ పార్టీ మండల కో–ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఆవారి చందు,మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కనుకుట్ల లింగరెడ్డి,గొల్లపెల్లి మాజీ ఉప సర్పంచ్ మారం రాజశేఖర్,మాజీ సర్పంచులు నల్ల శ్యామ్,సిద్దంకి మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ గోలి లక్ష్మీ గంగరెడ్డి,గోస్కుల రాజన్న,గోవిందుల లావణ్య జల్పతి,బొల్లం గంగరాజాం,బీసీ మండల అధ్యక్షులు బలభక్తుల కిషన్,కార్మిక శాఖ అధ్యక్షులు సామల వీరస్వామి,బి.ఆర్.ఎస్ మీడియా సెల్ అధ్యక్షులు కోమల్ల జలందర్,యూత్ మండల ఉపాధ్యక్షులు కూన రాజేందర్ నాయకులు కనుకుట్ల లింగరెడ్డి,కలకోట సత్యం,ఎరవేనీ కన్ను,పుట్టపాక సత్యం,తాంద్ర కిరణ్,ధావుల రాకేష్,గంగారెడ్డి,ముదాం రమేష్,బాపన్న,తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక కొరతను పరిష్కరించండి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని ఎమ్మార్వో ఆఫీస్ లో గ్రీన్ వెన్స్ డే లో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు పెద్దమండవ నుంచి ఇసుక రావటానికి పెను భారంగా మారిందని,అధిక వ్యయం చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు.చిన్న మండవ మున్నేరు నుంచి ఇసుక తీసుకెళ్తే లబ్ధిదారులు తక్కువ వ్యయంతో లబ్ధి పొందుతారని కావున ఇసుక తోలేటందుకు ప్రవేట్ రైతులు తమ భూమి నుంచి ఎలాంటి రుసుము లేకుండా ఇవ్వటానికి అంగీకార పత్రాన్ని ఇచ్చారు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు కూపన్స్ సకాలంలో అందట్లేదని ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ బాబ్జి ప్రసాద్ స్పందించి జిల్లా కలెక్టర్ దగ్గరకు మీ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బత్తుల శ్యాంసుందర్,సిలివేరు సైదులు,మండల ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు చాట్ల చంద్రం,ఎస్సీ సెల్ మండల కార్యదర్శి తడికమల్ల రమేష్,శ్రీను,ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ కరెంటు లైన్ శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు






మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణానికి మరొక మణిహారం మెట్రో సిటీస్ తలదన్నే రీతిలో మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ కరెంట్ లైన్ నిర్మాణం కొరకు రూ.28 కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ అండర్ కేబుల్ పనులకు శంకుస్థాపన చేయనున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క.మధిర నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా దూసుకెళ్తున్న మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణం మల్లు భట్టి విక్రమార్క తీసుకురావడం జరిగింది. అస్తవ్యస్తంగా ఉన్న కరెంటు లైన్ తీసివేసి భూగర్భంలో కేబులు వేయటం వల్ల మధిర పట్టణం ఎంతో సుందరంగా మారుతుంది.శంకుస్థాపన కార్యక్రమానికి విద్యుత్ శాఖ అధికారులు మధిర మున్సిపాలిటీ అధికారులతో కలసి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించటం జరిగింది.

## పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దే

# పత్తి విక్రయించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పత్తి రైతులు తమ పత్తి పంట ను సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దే విక్రయించాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ అన్నారు.ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని దగ్గరలో ఉన్న సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దనే తమ పత్తిని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ.8110 పొందాలని చూచించారు.సిసిఐ నిబంధనకు అనుకూలంగా తేమశాతంతో నాణ్యమైన పత్తిని తీసుకెళ్లి విక్రయించాలన్నారు.దళారులను నమ్మి తక్కువ ధరకు పత్తి అమ్మ వద్దు అని రైతులకు తెలిపారు.సీసీఐ నిబంధనలకు అనుగుణంగా ఉన్న పత్తిని సిసిఐ కేంద్రంలో ఎవరైనా అవకతవకలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని కూడా తెలిపారు.సీసీఐ కొనుగోలు కేంద్రంలో ఎవరైనా కావాలని రైతులను మోసం చేస్తే అట్టి కేంద్రం పై చట్టరీత్యా చర్యలు కూడా తీసుకోబడును అని అన్నారు.పత్తి రైతులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా సీసీఐ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోంది అదేవిధంగా ఏ రైతుకైనా ఎక్కడ ఇబ్బంది జరిగిన నేరుగా మమ్మల్ని సంప్రదించవచ్చు అని తెలిపారు.జనగామలో చిల్లర కాంటలు అన్ని మూసి తలాలు వేశాము అని అన్నారు.అదేవిధంగా ఎవరైన ఇంకా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ హెచ్చరించారు.

# నవంబర్ 1న ఛలో హైదరాబాద్ బెజ్జెంకి సతీష్





జగిత్యాల జిల్లా అక్టోబర్ 27 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో మండల కన్వీనర్ ముప్పారపు రామస్వామి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సి.జె.ఐ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూఈ రోజు మల్యాల మండల కేంద్రం లో గవాయి మీద ముమ్మాటికీ కావాలని జరిగిన దాడి ఇది యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించబడుతుంది అని అన్నారు, ఇదే తరహా లో రెండు రోజుల ముందు జార్కండ్ కోర్ట్ లో ప్రధాన న్యాయమూర్తి పైకి మాట్లాడినందుకు అతనిపై వెంటనే కేస్ పెట్టారు, ఇక్కడ అంతకన్న ఉన్నత స్థాయి సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎస్సి అయినందుకు కేస్ కాలేదు అని అన్నారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలని నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే నిరసన ప్రదర్శనకు మల్యాల మండలంలోని ప్రతి గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కో కన్వినర్ ముప్పారపు అశోక్, బెజ్జంకి బుజ్జన్న అంబేద్కర్ సంఘ మండల్ అధ్యక్షులు, బల్కం మల్లేష్ యాదవ్, సుంకపాక టైటస్, గజ్జెల రాజు చిర్ర రాజనర్సయ్య, అరెల్లి నర్సయ్య, కొత్తూరి లక్ష్మిరాజు, కొత్తూరి నాంపల్లి, అరెల్లి శ్యామల, చిర్ర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## నంది వనపర్తి లో ఘనంగా జరిగిన సదర్ ఉత్సవాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నందివనపర్తిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్, యాదవ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ఎలుగపల్లి సత్యనారాయణ యాదవ్, హాజరై మాట్లాడుతూ దీపావళి తర్వాత రెండో రోజు దున్నపోతుల ఊరేగింపులు జరుగుతాయని, దున్నపోతులను పూలదండలతో, రంగురంగుల పెయింట్స్ తో, గంటలకు అలంకరించి, ప్రదర్శనకు తీసుకొస్తారు. హైదరాబాదులోని నారాయణగూడ, ముషీరాబాద్, ఖైరతాబాద్, సైదాబాద్, షేక్ పేట్ వంటి ప్రాంతాలలో జరిగేవి. సదర్ పండుగను యాదవులు తమ జీవనాధారమైన పశువులైన దున్నపోతులు, ఆవులు, గొర్రెలకు కృతజ్ఞతగా జరుపుకుంటారని తెలిపారు. వీటిని వారు గృహ దేవతలుగా, లక్ష్మి స్వరూపాలుగా భావిస్తారు. పాడి వ్యాపారం, పాల ఉత్పత్తిలో వీటి ముఖ్య పాత్ర ఉండడంతో ఆ గౌరవాన్ని చూపడమే ఈ పండుగ ఉద్దేశమని అన్నారు. సదర్ పండుగను 1942లో యాదవ సమాజం ప్రారంభించింది. 1956 లో న్యాయం చౌదరి మలంద్రి మల్లయ్య యాదవ్ దీన్ని ఉత్సవ రూపంలో విస్తరించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం ఇది క్రమంగా ప్రాచుర్యం పొందుతూ రాష్ట్రస్థాయి ఉత్సవంగా మారిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ కార్యవర్గ సభ్యులు ముద్దం వెంకటేష్ యాదవ్ అడ్వకేట్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టి వెంకటేష్ యాదవ్, ముక్తాల యాదయ్య గౌడ్ అడ్వకేట్ , రాయకండి విజయ్ కుమార్ , గోగి కార్ రమేష్ ,శ్రీకృష్ణ యూత్ అధ్యక్షులు బర్ల గణేష్, ప్రధాన కార్యదర్శి వంశీ, రెడ్డమోని సత్యనారాయణ, వంగూరి మల్లేష్ యాదవ్, జనిగ వెంకటేష్ యాదవ్, జనిగ శ్రీశైలం యాదవ్, వంగూరు సాయి, యాదవ సంఘం కులస్తులు, కుల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు






మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్ నూతన మద్యం పాలసీ విధానం ప్రకారం లక్కీ డ్రా పద్ధతిన మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్ లో గల పి.వి.ఆర్. గార్డెన్స్ లో నిర్వహించిన లక్కి డ్రా కార్యక్రమానికి ఆబ్కారీ, మధ్య నిషేధ శాఖ అధికారి నంద గోపాల్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ విధానం ద్వారా దుకాణాలు కేటాయించడం జరిగిందని తెలిపారు జిల్లాలో మద్యం దుకాణాల కొరకు 1 వేయి 712 దరఖాస్తులు వచ్చాయని, 73 దుకాణాలకు లక్కీ డ్రా తీయడం జరిగిందని తెలిపారు. నూతన మద్యం పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని, దుకాణాల వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన దరఖాస్తుదారుల సమక్షంలో లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేయడం జరిగిందని, లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ చేయడం జరిగిందని, టోకెన్ కలిగి ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతించడం జరిగిందని తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దుకాణం పొందిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## సి అండ్ ఎండి ని కలిసిన గుర్తింపు సంఘం నాయకులు.



మన సాక్షి గొంతుక గోదావరిఖనికార్మికుల కు చెందిన వివిధ సమస్యల పై చర్చించగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వెల్లడి. సింగరేణి లో పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగ ఆర్డర్లు త్వరలో ఇస్తామని సి అండ్ ఎండి బలరాం నాయక్ ఒప్పుకోవడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి అండ్ ఎండి కి వివిధ సమస్యల పై వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి లో అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికుల కు మెడికల్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని సి అండ్ ఎండి తెలిపారని ఆయన పేర్కొన్నారు. ఇంకా సి అండ్ ఎండి ని కలిసిన వారిలో ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, కే.సారయ్య, మడ్డి ఎల్లా గౌడ్, నాయకులు రంగు శ్రీను తదితరులు ఉన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలు విద్యార్థుల మధ్య జరిపిన రామకృష్ణాపూర్ పోలీసులు.

### స్థానిక గురుకుల పాఠశాలలోనీ విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఎస్సై రాజశేఖర్



మనసాక్షి గొంతుక న్యూస్ : రామకృష్ణపూర్స్థానిక గురుకుల పాఠశాలలో పోలీస్ అమరవీరుల దినోత్సవం రామకృష్ణపూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలోనీ ప్రతి పౌరుడు శాంతియుత వాతవరణంలో, స్వేచ్ఛసమానత్వంతో,నిర్భయంగా జీవించాలనే ఉద్దేశ్యంతో పోలీస్ డిపార్ట్మెంట్ నిరంతరం పని చేస్తున్నదని, ప్రజల ధన-మాన-ప్రాణాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పోలీసులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో కష్టానష్టాలను ఎదుర్కొంటూ శాంతి-భద్రతలను కాపాడుతున్నారని ఎస్సై రాజశేఖర్ అన్నారు ప్రజల హక్కులను కాపాడే%శీ%దుకు విధి నిర్వహణలో ఉన్న ఎంతోమంది పోలీసుల మీద ప్రజాక%శీ%ఠక, సంఘావిద్రోహులైన మావోయిస్టుల (నక్సలైట్స్) చేసిన దాడిలో విరోచితంగా పోరాడి తమ ప్రాణాలను త్రుణప్రాయంగా వదిలి అమరులైన పోలీస్ వీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్-21 రోజున "పోలీస్ అమరవీరుల దినోత్సవం" జరుపుకోవడం జరుగుతుందనీ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేసినారు, ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటుగా ఏ ఎస్సై వెంకయ్య గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. లి

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం



మన సాక్షి గొంతుక గోదావరిఖనిపెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలం పాలకుర్తి గ్రామంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ గారితో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏం ఎస్ రాజ్ ఠాగూర్ పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఈ రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు, సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును వివరించారు. ప్రభుత్వం రైతుల శ్రమను గౌరవిస్తూ, వారికి న్యాయమైన మద్దతు ధర అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని చెప్పారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించగలిగే విధంగా అన్ని సదుపాయాలు కల్పించనున్నామని హామీ ఇచ్చారు. అలాగే, పాలకుర్తి ప్రాంతం పచ్చని ధాన్య గోదాముగా పేరు తెచ్చుకోవాలంటే రైతులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పంటల ఉత్పత్తి పెంపుతో పాటు, ప్రభుత్వం అందించే రైతు బంధు, రైతు భీమా, సమగ్ర నీటి సదుపాయాలు, విత్తనాలు మరియు ఎరువుల సబ్సిడీలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మనాలి ఠాకూర్ గారు మాట్లాడుతూ , గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో తీసుకుంటున్న పాత్రను ప్రశంసించారు. మహిళా రైతులు సమూహాలుగా ఏర్పడి వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధికారులు, పౌరసరఫరాల సంస్థ ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు తాగునీరు, విశ్రాంతి వసతులు, తూకం యంత్రాలు మరియు సాంకేతిక సహాయ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. రైతుల కృషి తెలంగాణ భవిష్యత్తుకు మూలస్తంభమని పేర్కొంటూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం ఆయన స్థానిక రైతులతో సంభాషించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## మహిళా హక్కులకై కదం తొక్కిన ఐద్వా






సత్తుపల్లి అక్టోబర్ 27, మన సాక్షి. గొంతుకు న్యూస్: రాంబాబు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి. మహిళల హక్కులను కాపాడాలి.సత్తుపల్లి ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో ఐద్వా డివిజన్ మహాసభ సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల భవనం నుండి కలుపుతారు సెంటర్ వరకు ర్యాలీ కళాభారతి వరకు మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండపల్లి దుర్గాదేవి నగర్ లో జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకురాలు ఎన్ హైమావతి చేశారు. ఈ సభలో అమరవీరులు మల్లు స్వరాజ్యం ,చిట్యాల ఐలమ్మ ,కొండపల్లి దుర్గాదేవి కి ప్రతినిధులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభకు అధ్యక్ష వర్గంగా పాకాల పాటి ఝాన్సీ, జాజిరి జ్యోతి వ్యవహరించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐద్వారాష్ట కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం ఎందరో నాయకులు పోరాటం చేశారు మహిళా సంఘం పోరాట ఫలితంగా ఎన్నో హక్కులను సాధించుకున్నారు. ప్రతి ఒక్కరికి రెండు లక్షల డ్వాక్రా రుణం తీసుకోవడం జరుగుతుంది అలాగే 33 లక్షల మందికి ఇండ్ల స్థలాలు లేవని అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని విద్య వైద్యం ప్రభుత్వ ఆధీనంలో అందరికీ అందుబాటులోనికి తీసుకురావాలని 33% రిజర్వేషన్ అమలు పరచాలని ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని మహిళల పైన హింసకు కారణమైన మధ్యాన్ని నిషేధించాలని అన్నారు. మైక్రో ఫైనాన్స్ వలన మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కేరళలోని కుటుంబ శ్రీ పథకం కింద ప్రభుత్వమే మైక్రో ఫైనాన్స్ సంస్థల పైన చర్యలు తీసుకుంటుందని అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో చర్యలు తీసుకోవాలన్నారు మహిళా హక్కుల సాధనకై మహిళలందరూ చైతన్యవంతంగా ఐక్యంగా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పద్మ జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఆరుగారంటీలు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతావి అమలు చేయడంలో విఫలమైందని, కేంద్ర ప్రభుత్వం మనువాదాన్ని ముందుకు తీసుకువచ్చి మహిళాభివృద్ధిని అణిచివేసి తిరోగ మనం వైపు తీసుకెళు తుందని దాని వలన మహిళా హక్కులకు భంగం కలిగిస్తున్నారని అలాగే కులాల మధ్య మతాల మధ్య విభేదాలను సృష్టించి ప్రజల మధ్య ఐక్యతను కాలా రాస్తుందని అన్నారు ఈ సందర్భంగా 21 మందితో నూతన డివిజన్ కమిటీ ఎన్నికయింది ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు జొన్నలగడ్డ సునీత శిలం కరుణ గుడిమెట్ల రజిత తన్నీరు కృష్ణవేణి చెరుకు రత్నకుమారి మిట్టపల్లి నాగమణి రాణి రుద్రమదేవి తదితరు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.




# స్వచ్ఛ కార్యక్రమం చేపట్టాలని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చిన డివిజన్ ప్రజలు.

మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.డివిజన్ ప్రజల విజ్ఞప్తి మేరకు స్వచ్ఛ కార్యక్రమం చేపట్టిన డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొమ్ము వేణు కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పార్టీ స్థానిక 45వ డివిజన్ తిలక్ నగర్ చంద్రశేఖర్ నగర్ బస్తీ లలో కాలి స్థలాలలో పిచ్చి చెట్లు పెరిగి చెత్తాచెదారంతో పాములు సంచరిస్తున్నాయని బస్తి వాసులు అందరూ తాజా మాజీ కార్పొరేటర్ కొమ్ము వేణు.డివిజన్ అధ్యక్షులు గులాం ముసఫ్ఫా అబ్బు గారికి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు డివిజన్ లోని సమస్యను తెలియజేసి వెంటనే ఇక్కడి ప్రజల సమస్య పరిష్కరించాలని తెలియజేయడంతో వారు స్పందించి వారి సిబ్బందితో (ట్రాక్టర్ బ్లేడ్) తో చెట్ల పొదలను తొలగించి స్వచ్ఛ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ కొమ్ము వేణు డివిజన్ అధ్యక్షులు గులాం ముసఫ్ఫా అబ్బు మాట్లాడుతూ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మరియు మున్సిపల్ అధికారుల సహాయ సహకారాలతో డివిజన్ ప్రజల సమస్యను పరిష్కార దిగ చర్యలు చేపట్టడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు డివిజన్లోని స్వచ్ఛ కార్యక్రమానికి సహకరించినటువంటి భక్తి వాసులకు మరియు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మున్సిపల్ అధికారులకు సిబ్బందికి డివిజన్ ప్రజల పక్షాన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు

# బాలిక పై అత్యాచారం కేసులో నిందితునికి 20 సంవత్సరాల జైలు



జగిత్యాల జిల్లా అక్టోబర్ 27 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి గంగాధర మధుసూదన్కోడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన మైనర్ బాలికను నిందితుడు కటుకురి అశోక్ వయస్సు 47 సంవత్సరాలు అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద 2023 సంవత్సర%శీ% లో కోడిమ్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా అప్పటి ఇన్స్పెక్టర్ లు కృష్ణకుమార్ ,కిషోర్ ,రమణమూర్తి లు కేసును విచారించడం జరిగింది. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ కి ఆధారాలు సమర్పించగా పిపి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి ఈ రోజున నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష మరియు 10000/- జరిమాన, బాధిత బాలికలకు 7 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు ,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ లు కృష్ణకుమార్ ,కిషోర్ ,రమణమూర్తి ఎస్.ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ సాగర్ మరియు సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్ ,కిరణ్ కుమార్ లను జిల్లాఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# లిరక్త దానం చేయండి..... ప్రజల ప్రాణాలను కాపాడండిలి



తిరుమలాయపాలెం అక్టోబర్ 26 //మన సాక్షి గొంతుక న్యూస్// పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 31న నేలకొండపల్లి మండల కేంద్రం లో తిరుమలాయపాలెం పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాద బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, డెంగ్యూ వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తం అత్యవసరమవుతుందని ఆయన పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు తక్కువగా ఉండడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి బాధితులకు మన రక్తదానం ప్రాణదానం అవుతుందని ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు.
ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం లో ప్రజలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



తిరుమలాయపాలెం అక్టోబర్ 26 //మన సాక్షి గొంతుక న్యూస్// రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన గోకినపల్లి శేషయ్య 70 సంవత్సరాలు అనే వృద్ధుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు సోమవారం వృద్ధాప్య పెన్షన్ డబ్బుల కోసం ఇంటి నుండి బయలుదేరి పిండిప్రోలు ఐఓబి బ్యాంకు వెళ్లి పెన్షన్ తీసుకున్న శేషయ్య ఇంటికి వెళ్లేందుకు హైవే రోడ్డు దాటుతుండగా వరంగల్ వైపు నుండి ఖమ్మం వైపు వెళ్తున్న కార్ డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా కారు నడుపుతూ వచ్చి గుద్దటంతో ఈ ప్రమాదంలో శేషయ్య తలకు బలమైన గాయాలు కాగా వెంటనే వైద్య చికిత్స కొరకు అదే కారులో తిరుమలాయపాలెం సిహెచ్ సి ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు పరీక్షించటంతో శేషయ్య మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు మృతుడికి ఇద్దరు కుమారులు శంకర్ రమేష్ కుమార్తె భార్య సావిత్రి కలరు చిన్న కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# కాంగ్రెస్ నాయకురాలు కట్టోజు గోవిందమ్మ మృతి



తిరుమలాయపాలెం అక్టోబర్ 27//మన సాక్షి గొంతుక న్యూస్// అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకురాలు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు కట్టోజు గోవిందమ్మ 68 సంవత్సరాలు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో గురై మృతి చెందింది మృతి వార్త తెలుసుకున్న గ్రామంలోని వివిధరాజకీయ పార్టీలు చెందిన గ్రామ ప్రజలు గోవిందమ్మ భౌతికయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతురాలకు కుమార్తె కాగా కుమారుడు రామ్మూర్తి ఆర్టీసీ డ్రైవర్ గా పని చేస్తున్నాడు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ సిపిఎం నాయకులు రామనబోయిన రవి పప్పుల ఉపేందర్ బిఆర్ఎస్ నాయకులు పరికపల్లి చంద్రశేఖర్ నాతి సత్యనారాయణ చామకూరి చిట్టి బిఆర్ఎస్ యూత్ నాయకులు చామకూరి శరత్ తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల అమరుల త్యాగాలకు గుర్తుగానే పోలీస్ ఫ్లాగ్ డే




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు లో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇబ్రహీంపట్నం ఎసిపి కే పి వి రాజు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ను అంబేద్కర్ చౌరస్తా నుంచి ఇబ్రహీంపట్నం బస్ డిపో వరకు నిర్వహించారు. ఇందులో ఇబ్రహీంపట్నం లాండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, సాయుధ సిబ్బందితో పాటు వాసవి కళాశాల స్టూడెంట్స్ భారీ ఎత్తున వాలంటరీగా భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఏసీపీ కెపివి రాజు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు మార్చు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డేగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు. స్కూల్స్, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు పోలీసు శాఖ పనితీరు గురించి అవగాహన కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఎంతోమంది పోలీస్ వీర జవాన్ల త్యాగం వల్ల ఈరోజు మన రాష్ట్రంలో శాంతి భద్రతలు బలంగా ఉన్నాయినీ వీరి త్యాగానికి గుర్తుగా ప్రతి అక్టోబర్ 21 న ప్రతి పోలీసు అమరుల త్యాగానికి గుర్తుగా ఒక సామాజిక బాధ్యతగా వారిని గుర్తు చేసుకుంటాము. ఈ వారోత్సవాల్లో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఇంక ముందు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ మద్య మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ జితేందర్ రెడ్డి, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం మత్తులో దాడి చేసిన ఘటనలో నిందితుడికి జైలు శిక్ష




జగిత్యాల జిల్లా అక్టోబర్ 27 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని తాటిపల్లి గ్రామంనికి చెందిన మారంపెల్ళి లక్ష్మణ్ ను మద్యం మత్తులో బెరిగిడి ప్రశాంత్ అనే వ్యక్తి దాడి చేసిన ఘటన నిందితుడి కి 2 సంవత్సరల జైలు శిక్ష మరియు రూ 4200 /- జరిమాన విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జే ఎం ఎఫ్ సి జగిత్యాల శ్రీమతి లావణ్య ఈ రోజు తీర్పు వెలువరించారు.కేసు వివరలోనికి వెళ్తే జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని తాటిపల్లి గ్రామంనికి చెందిన మారంపెల్ళి లక్ష్మణ్ కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నాడు. తేదీ 13.11.2022 న రాత్రి సుమారు 08:00 గంటల సమయంలో తాటిపల్లి లో గల బీసీ సంఘం భవనానికి వెళ్లి అక్కడ గద్దెమీద కూర్చుని ఉండగా బెరిగిడి ప్రశాంత్ తండ్రి నర్సయ్య, వయస్సు 30 సంవత్సరాలు, తాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తాగి మత్తులో అక్కడికి వచ్చి లక్ష్మణ్ ను తిడుతూ, కుడిచేతితో చెంప మీద కొట్టి, నా మెడ వంచి, వీపు మీద కొట్టడం జరిగినది .అంతేకాక, తన బైక్ తో డీ కొట్టి కిందపడేసి గాయపరచడం జరిగినది. బాధితుడు గాయాలతో పోలీస్ స్టేషన్కి వచ్చి ఫిర్యాదు చేయగా, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో నిందితుడు బెంగిడి ప్రశాంత్పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన తరువాత నిందితుని పై నేరం రుజువు కావడం తో అతనికి 2 సంవత్సరాల జైలు శిక్ష, 4200 జరిమాన విధిస్తూ జూనియర్ సివిల్ జెడ్జి కం జే ఎం ఎస్ సి జగిత్యాల శ్రీ మతి లావణ్య ఈ రోజు తీర్పు వెలువరించారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ (క్యాంపు ఆఫీస్)లో సోమవారం యాచారం మండలానికి సంబంధించిన 69 మంది లబ్దిద్దారులకు రూ. 69 లక్షల 8 వేల రూపాయల



కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.